

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 24 ఆగష్టు 2024 10 పేజీలు


# ముసాయిదా నూతన రెవెన్యూ చట్టంపై చర్చా వేదిక

- ఆగస్టు 2 నుండి 23 వరకు సి.సి.ఎల్.ఏ వెబ్ సైట్‌లో అభ్యంతరాల స్వీకరణ
- మనుషులకు ఆధార్ కార్డ్‌లా భూములకు భూధార్ కార్డ్
- చట్టం అనేది రైతుల చుట్టంలా ఉండాలి
- గతంలో ఎన్నడూ లేని విధంగా అప్పీలేట్ అవకాశం
- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**సూర్య జగిత్యాల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 20 రకాల చట్టాలు ఉన్న ముసాయిదా నూతన రెవెన్యూ చట్టం- 2024 పై అభిప్రాయ సేకరణకు చర్చా వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్ ఓ ఆర్ చట్టం 2024 అమలుపై న్యాయవాదులు, విద్యావేత్తలు, రైతులు, రైతు సంఘాలు, మేధావులు, విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు, గెజిటెడ్ , నాన్ గెజిటెడ్ ఉద్యోగులు స్వచ్ఛంధ సంస్థలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మనుషులకు ఆధార్ కార్డ్ ఎలాగో భూములకు భూధార్ కార్డ్ అని, (మిగతా 2లో)




## సింగరేణిలో సంతకం పెట్టరాదో
# రూ.30 లక్షల ప్రమాద భీమా గల్లంతు

- నిరాకరిస్తున్న హెచ్.డీ.ఎఫ్.సి బ్యాంక్ అధికారులు
- 10 వేల కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి అగమ్యగోచరం!

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రా క్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సంతకం పెట్టరాకపోతే,ఇక ప్రమాద బీమానో అంటున్నా బ్యాంకు అధికారులు. సింగరేణిలో పర్మనెంట్ ఉద్యోగులకు ప్రమాద బీమా రూ. కోటికి పైగా యజమాన్యం చేయించింది. ఈ క్రమంలో కాంట్రాక్టు కార్మికులకు కూడా ప్రమాద బీమా వర్తింప చేయాలని యూనియన్ లు పోరాటం చేశాయి. దీని ఫలితంగా రూ.30 లక్షల ప్రమాద భీమా ఇవ్వడానికి హెచ్.డీ.ఎఫ్.సీ బ్యాంక్ ముందుకు వచ్చింది.ప్రతి కార్మికుని పేరు ఆన్ లైన్ లో ఉండాలని, కాంట్రాక్టర్ జీతం చెక్కును హెచ్.డీ.ఎఫ్.సీ బ్యాంకులో వేయాలని, బ్యాంకు ద్వారానే కార్మికునికి జీతం చెల్లించాలనే నిబంధన విధించారు. దీంతో పాటు ప్రతినెలా ఏ.టీ.ఎం కార్డును కార్మికులు తప్పనిసరిగా వాడవల్సిందేనని నిబంధనను కచ్చితంగా విధించారు. ప్రతి కాంట్రాక్టు కార్మికుడు ఏ.టీ.ఎం కార్డు వాడుతూనే ప్రమాద భీమా వర్తిస్తుంది. దీంతో కాంట్రాక్టర్ లు కూడా తమ అకౌంట్ లను హెచ్.డీ.ఎఫ్.సీ బ్యాంక్ లోకి మార్చుకున్నారు. ఇక అసలు కథ ఇక్కడ మొదలయ్యింది. సింగరేణి 11 డివిజన్ లలో సివిక్ మెయింటెనెన్స్,ఫారెస్ట్ శాఖ, కోల్ ఫిల్లింగ్, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర విభాగాలలో సుమారు 25 వేలకు(మిగతా 2లో)



## అన్ని శాఖలు సమష్టిగా కృషి చేస్తేనే
# డ్రగ్స్,గంజాయి రహిత సమాజం ఏర్పడుతుంది

- కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అన్ని శాఖలు సమష్టిగా కృషి చేస్తేనే డ్రగ్స్,గంజాయి రహిత సమాజం ఏర్పడుతుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.శుక్రవారం నాడు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి అని, మిషన్ పరివర్తన్‌లో భాగంగా గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలి అని అన్నారు.గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు.డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలల్లో పాఠశాల లలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని, మత్తు పదార్థాల బారిన పడటం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనమవుతుందన్నారు.జిల్లాలో డ్రగ్స్ నిర్మూల కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పనిచేయాలని (మిగతా 2లో)

# నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో వివిధ నేరాలకు పాల్పడిన ఏడు మందికి న్యాయస్థానం జైలు శిక్షలు విధించిందని తెలిపారు. మొబైల్ షాప్ నిర్వహిస్తూ మెమరీ కార్డులలో నీలి చిత్రాలు నింపి అమ్మిన నేరానికి సిరిసిల్లకు చెందిన ఆడెపు రాజు అనే నిందితునికి న్యాయస్థానం రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రెండు వేల జరిమానా విధించినట్లు ఎస్పీ వివరించారు.హత్యాయత్నం కేసులో రుద్రంగి గ్రామానికి చెందిన రావుల (మిగతా 2లో)



# విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య సుల్తానాబాద్**

విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే సన్న బియ్యంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన అదనపు కలెక్టర్ పాఠశాలలకు సరఫరా చేస్తున్న సన్న బియ్యంపై సంతృప్తి వ్యక్తం (మిగతా 2లో)



# సింగరేణిలో సంతకం పెట్టరాదో రూ.30 లక్షల ప్రమాద భీమా గల్లంతు

**(మొదటి పేజీ తరువాయి)**

పైగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తు న్నారు. వీరు సంతకం చేయావస్తేనే ఏ.టీ.ఎం కార్డు ఇవ్వడంతో పాటు, ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద భీమాకు ఈ నిబంధన విధించారు. కాగా వీరిలో సుమారు 10 వేల మంది కార్మికులకు సంతకాలు చేయడం రాదని యూనియన్ నాయకులు పేర్కొంటున్నారు. 20 ఏళ్లకు పైబడి సంస్థలో పనిచేస్తున్న ఎక్కువ శాతం మంది కార్మికులు నిరక్షరాస్యులేనని చెప్పవచ్చు. ఎక్కువ శాతం మందికి సంతకము పెట్ట రాకపోవడంతో ఈ నిబంధన మూలంగా ఎందరో కాంట్రాక్టు కార్మికులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. దీనిపై యజమాన్యం ఏమి ఆలోచన చేస్తుందో అని.... వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

### నిబంధన తొలగించాలి

**- మొల్మూరి శ్రీనివాస్, బీజేపీ అధ్యక్షులు**



సింగరేణిలో సంతకం లింకు లేకుండా ప్రమాద బీమా ఇవ్వాలి. ప్రతి కాంట్రాక్ట్ కార్మికునికి రూ.30 లక్షల ప్రమాద భీమా వర్తింప చేయాలి. కార్మికులను ఇబ్బం ది పెట్టవద్దు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవు.

### కార్మికులకు నష్టం జరిగితే సహించం

**-ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వెంకన్న**



సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల కోసం గత కొన్ని సంవత్సరా లుగా పోరాటం చేస్తున్నాం. ప్రస్తుతం యజమాన్యం, హెచ్. డీ.ఎఫ్.సీ బ్యాంక్ తో రూ.30 లక్షల ప్రమాద భీమా ఇవ్వాలని నిర్ణయించారు. కానీ సంతకం పెట్టకపోతే, పెట్ట రాకపోతే ఈ నిబంధనలు వర్తించవని, రూ.30 లక్షల బీమా వర్తిం చదనే నిబంధనలు తొలగించాలి.

### మాకు సంతకం రాదు ఎలా?

**-మామిడి.రాణి,సీఐటీయూ నాయకురాలు.**



మరి మాకు సంతకం చేయడం రాదు. మాకు చిన్నప్పుడు ఎవ్వరు చదివిపించలేదు. గత 20 ఏళ్లుగా మేము సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు గా పనిచేస్తున్నాము. మా పరిస్థితి ఆలోచించండి, మాకు న్యాయం చేయండి.

## సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పున:రుద్ధరించాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవేల శ్యామ్ సుందర్**

**సూర్య, మెట్‌పల్లి**



ఉద్యోగులు ఉపాధ్యాయుల కుటుంబాలకు గొడ్డలి పెట్టు లాంటి నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్ సుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను ఆపాదించుకున్న రోజును నిరసిస్తూ పట్టణంలో నిరసన వ్యక్తపరిచారు.సుమారు రెండు లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాల సంరక్షణ కు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆయిటి సుశీల, ప్రధానోపాధ్యాయులు బెజ్జరపు మురళి ఉపాధ్యాయులు మురళి యాదగిరి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

**సూర్య, రాయికల్**



పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ జగిత్యాల జిల్లా నాయబ్ తహసీల్దార్ వరప్రసాద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ కె.రాజేంద్ర ప్రసాద్ లు అల్లిపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన పథకం అమలు ను, అలాగే ఉప్పు మడుగు,అయోధ్య గ్రామాల్లో ని అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న ఆహారం స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల గిర్దవర్ లు దేవదాస్,పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్, మొక్కలు నాటే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి కళాశాల పరిశుభ్రతకు తోడ్పడ్డారు. కళాశాల ఆవరణలో బోగన్ విలియా ,జామ ,నిమ్మ, మామిడి ,గులాబీ , ఇతర అలంకరణ మొక్కలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు నాటారు.కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని ,అందువల్ల మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా విద్యార్థినుల బాధ్యత అన్నారు. ప్రతిరోజు వాటికి నీటిని అందిస్తూ వాటి పెరుగుదలకు తోడ్పడాలని ప్రోత్సహించారు .ఈ కార్యక్రమంలో ఎకో క్లబ్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ పిఓ డి సుజాత, ఇతర ఎన్ఎస్ఎస్ పి ఓలు ఎన్ సంగీతారాణి, డాక్టర్ జి శ్రీలత, అధ్యాపకులు చంద్రయ్య ,వాసవి, నీరజ ,మాధవి ,రామచంద్రం విద్యార్థులు పాల్గొన్నారు.

## బీర్పూర్ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం

**సూర్య, బీర్పూర్**




బీర్పూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ సమక్షంలో శుక్రవారం నేషనల్ స్పేస్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో విద్యార్థులకు చంద్రయాన్ 3 క్విజ్ పోటీలు నిర్వహించారు. చంద్రయాన్ మిషన్ 3 రాకెట్ నమూనాలను లో కాస్ట్ నో కాస్ట్ ద్వారా విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ చంద్రయాన్ 3 సాధించిన ఘనత గురించి ప్రపంచ దేశంలో మన దేశం కీర్తి ప్రతిష్టల గురించి ఉపయోగాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం క్విజ్ పోటీలో పాల్గొని ప్రథమ స్థానం ద్వితీయ స్థానంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఇచ్చి అభినందించి ప్రోత్సహించారు. ఆన్లైన్ క్విజ్ పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ సాధించిన ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ కు ఆన్లైన్లో చంద్రయాన్ 3 సర్టిఫికెట్ సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు భోగ నాగరాణి , విద్యార్థులు పాల్గొన్నారు.

## మంగేల క్లస్టర్ ఏఈఓగా బాధ్యతలు చేపట్టిన వినోద్

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో మంగేల క్లస్టర్ వ్యవసాయ విస్తారణ అధికారిగా అయ్యోరి వినోద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఈ క్లస్టర్లో ఏఈఓ గా విధులు నిర్వహించిన సందీప్ గోడిసెల పేట క్లస్టర్ కు బదిలీ అయ్యారు. గొడిసెల పేట క్లస్టర్లో ఏఈఓ గా బాధ్యతలు నిర్వహించిన వినోద్ బీర్పూర్ మండలా నికి బదిలీ అయి బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా వినోద్ రుణమాఫీకి సంబం ధించిన మండల ఇన్చార్జి గా విధులను కూడా తను నిర్వహిస్తున్నట్టు తెలి పారు.

## అధికారులను కలిసిన డిఎఫ్‌వో

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లా అటవీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మాదాసు రవి ప్రసాద్ శుక్రవారం కలెక్టర్ బి సత్య ప్రసాద్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డి ఎఫ్ వో కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టరు రాంబాబును, ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందించారు. వారి వెంట జగిత్యాల జిల్లా అటవీ క్షేత్ర అధికారులు సౌకతలి మెట్పల్లి, పద్మారావు జగిత్యాల, గులాం మొయినుద్దీన్ కొడిమ్యాల , భూమేష్ రాయికల్, శ్రీనాథ్ ధర్మపురి, బి. అరుణ్ కుమార్ డిప్యూటీ ఆర్ ఓ, శ్రీనివాస్ ఎఫ్ బి ఓ లు పాల్గొన్నారు

## ఈనెల 28,29న తాటిపల్లిలో ఆటల పోటీలు

**సూర్య, మల్యాల**

మండల ఎం ఆర్ సి నందు శుక్రవారం మండల విద్యాధికారి అయిత .శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు పాఠశాలల అండర్-14, అండర్ -17 బాల - బాలికల కబడ్డీ, ఖో ఖో, వాలీ బాల్ అథ్లెటిక్స్ పోటీలను ఈ క్రింది ఈనెల 28 న అండర్ 14,17బాలికల కు,29 న అండర్ -14,17 బాలురకు తాటిపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించ నున్నామనీ మండలంలోని అన్ని పాఠశాలల క్రీడాకారులు పాల్గొనాలని విద్యాధికారి అయిత శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థి under-14 విభాగంలో 1-1-2011 అండర్ -17 విభాగంలో 1-1-2008 ఉన్న వారు అర్హులని తెలిపారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వప్రసాద్, బాబా లక్ష్మి,గంగా సాగర్,నవీన్ పాల్గొన్నారు

## ముసాయిదా నూతన రెవెన్యూ చట్టం 2024పై చర్చా వేదిక

**(మొదటి పేజీ తరువాయి)**

చట్టం అనేది రైతుల చుట్టంలా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా ఉండటం కోసం, అధికార కేంద్రీకరణ కోసం ఆర్. ఓ. ఆర్. -2024 చట్టాన్ని ప్రభుత్వం తెచ్చినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఇందులో వ్యవసాయ భూములే కాకుండా వ్యవసాయేతర భూములు, అబాది భూముల గురించి చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నందున ఈ చట్టంలో వీటికి అవకాశం కల్పించే అవకాశం ఉందని తెలిపారు. చర్చ కార్యక్రమంలో పాల్గొన్న వారి అభిప్రాయాలను కలెక్టర్ డ్రాఫ్ట్ రూపంలో నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. ఈ చర్చా కార్యక్రమాల అనంతరం ఆర్. ఓ. ఆర్. -2024 చట్టంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారని తెలిపారు. సమావేశానికి హాజరైన పలువురు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, రెవెన్యూ ట్రెసా అధ్యక్షులు వకీల్, జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు శశిధర్, న్యాయవాదులు, విద్యావేత్తలు, రైతులు, రైతు సంఘాలు, మేధావులు, విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖలు సమష్టిగా కృషి చేస్తేనే డ్రగ్స్,గంజాయి రహిత సమాజం ఏర్పడుతుంది

**(మొదటి పేజీ తరువాయి)**

కలెక్టర్ తెలిపారు.ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్మూలన కు కమిటీలను ఏర్పాటు చేసి,విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రావ్యల దూరంగా ఉండాలని, వాటిపై అందరికీ అవగాహన కల్పించాలని అన్న రు , జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలని కలెక్టర సూచించారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల మండల జిల్లా స్థాయిలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేకతపై వ్యాసరచన, డిబేట్, పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.మత్తు పదార్థాల నిర్మూలన కు జిల్లా స్థాయి తో పాటు నియోజకవర్గం స్థాయి లో కమిటీ లను ఏర్పాటు చేయాలి అని అన్నారు.కాన్షియస్ క్లబ్ లు సమర్ధవంతంగా పని చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలి అని, గతంలో గంజాయి కేసు లో పట్టుబడ్డ వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలి అని అన్నారు ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, DFOబాలామణి ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్.dro పవన్ కుమార్ dmho సుజాత, dwoసరస్వతి, ఆర్డీఓలు మహేశ్వర్, రమేష్ acp మాధవి పోలీస్, ఎక్సయిస్, అధికారులు పాల్గొన్నారు

## నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు

**(మొదటి పేజీ తరువాయి)**

బాలకిషన్,రాగుల దేవయ్య,రాగుల రఘు అనే ముగ్గురికి సంవత్సరం జైలు శిక్ష ,100 రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి రాధిక జైస్వాల్ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ తన ప్రకటనలో పేర్కొన్నారు.రుద్రంగి గ్రామానికే చెందిన మరో హత్యాయత్నం కేసులో రాగుల వెంకటేష్,రాగుల కొండయ్య, రాగుల నరసయ్య, మర్రి తిరుపతి అనే నలుగురికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతోపాటు తలా వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి రాధిక జైస్వాల్ తీర్పు వెల్లడించినట్లు ఆయన వివరించారు. సమాజంలో నేరం చేసినవారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ అన్నారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు సమన్వయంతో వ్యవహరించి,న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని నేరస్తులను హెచ్చరించారు.మూడు కేసులో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీలు గడ్డం లక్ష్మణ్,టి.పవన్,చెలుమల సందీప్ లతోపాటు సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కోర్ట్ కానిస్టేబుల్ లు నరేష్,శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్లు మధుసూదన్, సిరిసిల్ల టౌన్ సి.ఐ కృష్ణ, చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, రుద్రంగి ఎస్.ఐ అశోక్ కుమార్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలతో జిల్లాలోనీ వివిధ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీ లు, ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులకు అందిస్తున్న సన్నబియ్యం నాణ్యతను పరిశీలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం నాణ్యత ప్రమాణాలలో ఎలాంటి లోపాలుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో సోలార్ పవర్ ఎంతో లాభసాటి

## -జే.ఎన్.టీ.యూ ప్రిన్సిపాల్ డా. చెరుకు శ్రీధర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

వ్యవసాయంలో సోలార్ పవర్ ఎంతో లాభసాటి అని మంథని జే.ఎన్.టీ. యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. చెరుకు శ్రీధర్ రెడ్డి అన్నారు. రామగిరి ఖిల్లా లోని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవి ద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం (కే.వి.కే) ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉర్జా సురక్ష ఏవం మహా అభియాన్ (పీఎం-కుసుము) ప్రోగ్రాం మీద శుక్రవారం అవగాహన వర్క్ షాప్ కార్యక్రమం ను రైతులకు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సౌర శక్తి అనేది పునరుత్పాదక శక్తి అని, భవిష్యత్తులో సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఆవశ్యకత చాలా వరకు పెరుగుతుందన్నారు. వ్యవసాయంలో సోలార్ ప్యానల్స్ ఇన్స్టాలేషన్ అవకాశం ఈ పీఎం-కుసుము ద్వారా రావడం సంతోషకరమని, దీన్ని రైతులందరూ




సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రామగిరి విద్యుత్ ఏ.ఈ కోరండ్ల. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో విద్యుత్ వినియోగం చాలా వరకు పెరిగిందని, దీనికి ఒక ప్రత్యామ్నాయంగా సౌర విద్యుత్ ఉంటుం దన్నారు. రైతులందరూ ఈ సోలార్ పై అవగాహన తెచ్చుకొని పాటించవలసిందిగా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త & అధిపతి డాక్టర్ అమనగంటి. శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం యొక్క లక్ష్యాలు, కృషి విజ్ఞాన కేంద్రం చేపడు తున్న కార్యక్ర మాలు, రైతు అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను రైతులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం చాలా మంచి ఉద్దేశంతో సౌరశక్తిని వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ సౌర శక్తిని ఉత్పత్తి చేసి, రైతుల దానిని వాడుకునే లాగా, డీజిల్ వనరుల వినియోగభారం తగ్గిస్తూ ఉత్పత్తి చేసిన కరెం టును ప్రభుత్వానికి అమ్ముకోవడంతో రైతులకి చాలా వరకు మేలు జరుగుతుందన్నారు. ఇది ఒక ఎంటర్ప్రైజెస్ గా అభివృద్ధి చేసుకోవచ్చునని, కావున రైతులు దీనిమీద తగిన అవగాహన తెచ్చుకోవాలని సూచించారు. కీటక విభాగ శాస్త్రవేత్త డాక్టర్ యార.వెంకన్న మాట్లాడుతూ సౌర శక్తి అనేది ఒక పునరుత్పాదక శక్తి అని, భవిష్యత్తులో దీని అవసరం చాలా వరకు ఉంటుందన్నారు. కావున కొత్త టెక్నాలజీని రైతులు అవలంబిస్తూ ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ టి.వినోద్ కుమార్, పీ.ఎం కుసుము స్టేట్ కోఆర్డినేటర్ & ప్రోగ్రామ్ ఇన్చార్జి భాను శ్యామ్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు, ఉత్పత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వచ్చిన తెలుగు ఉపాధ్యాయుడు బాలిక ల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణలపై నేపథ్య ంలో అతడిపై సస్పెన్షన్ వేటు వేస్తూ సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉపాధ్యాయుడు పోలీ సుల అదుపులో ఉన్నారని, తక్షణమే ఇతనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని జనరల్ మేనేజర్(ఎడ్యుకేషన్) బి.నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విచారణ తర్వాత ఆరోపణలు రుజువైతే తీవ్ర చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ విషయంలో బాలిక లు, వారి తల్లిదం డ్రులకు పూర్తి భరోసా ఇస్తున్నామని, అలాగే ఇటువంటి ఉదంతాలు పునరా వృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.సత్ప్రవ ర్తన లేని ఉపాధ్యాయుల పట్ల కఠినంగా వ్యవహరిస్తా మని స్పష్టం చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థుల భద్రతకు యాజమాన్యం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఓటర్ లిస్ట్ సరిచేయండి

## -తహసీల్దార్ రాంచందర్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని బూత్ స్థాయి అధికారుల సమావేశం శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం లో బూత్ స్థాయి అధికారుల కు ప్రతి ఇంటి ఇంటి కి సర్వే నిర్వహించి, ప్రతి ఇంటిలో వారి యొక్క ఓటు హక్కులో ఏలాంటి తప్పులు ఉన్న వాటిని ఫారం -8 ద్వారా సరి చేయాలని, ఓటర్ లిస్ట్ లో ఎవరైనా చనిపోయిన వారినీ గుర్తించి పారం -7 నమోదు చేయాలని, 01.01.2025 వరకు 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి నూతన ఫారం -6 నమోదు చేయాలని తహసీల్దార్ బోర్కరి రాంచందర్ రావు కోరారు. బిఎల్ఓ అప్లికేషన్ పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సమావేశం లో బూత్ స్థాయి అధికారులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఇరుగురాల ఓదెలు, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల.మానస, ఆర్.ఐ లు కే. మహేష్ బాబు,పోనగంటి సంపత్,రెవెళ్లి నిహారిక, జూనియర్ అస్సిటెంట్ ఎస్ .యశ్వంత్, బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

# మహిళా సాదికారతపై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మండలంలోనిరాఘవాపూర్ గ్రామ శ్రీ వినాయక గ్రామ సమైక్య సంఘ మహా సభలో పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం ఆధ్వ ర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.జిల్లా మహిళా సాదికరిత కేంద్రం, జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత, స్వప్న, పైనాన్స్ లిట్రాసి, సంధ్య రాణి మాట్లాడుతూ రోజు రోజుకు ఆడపిల్లల సంఖ్య తగ్గి పోతుందని, అడపి ల్లలకు,మహిళలకు భద్రత లేదు, కాబట్టి ఆడపిల్లల తలి దండ్రులు పిల్లలని జాగ్రత గా చూడలని, వారికి గుడ్ టచ్,బ్యాడ్ టచ్ తెలిసి ఉండలని ,అన్నరు,పిల్లల కోసం ప్రత్యేక మైన పొక్ సో చట్టం, ఉన్నదని, దీని గురించి అందరికీ ఆవగాహన కలిగి ఉండలన్నారు. ఆడపిల్లల పట్ల వివక్షత చూప వద్దని,అడపిల్లలని, చదివిస్తే వారు మంచి ఉన్నత స్తాయిలో ఉంటారాని,ఎవరైన బ్రూణ హత్యలకు పాల్పడిన,వాటికి,ప్రలోబ పెట్టిన పి సి .పి. ఎన్. డి. టి చట్టం ప్రకారం మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు పది వేల రూపాయల జరిమాన వంటి చట్టపరమైన శిక్షలు ఉంటాయని వివరించారు. అలగే అత్యవసర వేలల్లో ఉపయోగపడె హెల్ప్ లైన్ నంబర్లు 181,1098 మరియు సినీయర్ సిటిజన్ 14567, దివ్యాంగులకు 155326 ల గురించి తెలిపారు, మహిళలకు, రుతు క్రమ ఆరోగ్యం మరియు పరిశుభ్రత, మెన్స్ట్రాల్ కప్ ఉపయోగం మరియు వాడకం గురించి వివరించారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద వహిం చాలని, అన్నరు , అనంతరం కేంద్ర రాష్ట్ర పథకాల గురించి,ప్రమాద బీమాల గురించి వివరించారు , ఈ కార్య క్రమం లో సి .సి :క్రిష్ణ, సి .ఎ పద్మ, ప్రెసిడెంట్ మాధవి,మహిళలు పాల్గొన్నారు.

# అత్యధిక సభ్యత్వాలతో రాష్ట్రంలో చరిత్ర సృష్టించాలి

## -నియోజకవర్గంలో 50వేల టార్గెట్

## -బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజగోపాల్

**సూర్య పెద్దపల్లి టౌన్**




అత్యధిక సభ్యత్వాలతో చరిత్ర సృష్టించేలా పెద్దపల్లి నియోజకవర్గం బిజెపి కార్యకర్తలు ప్రణాళికలు చేయాలని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ పిలుపునిచ్చారు. బిజెపి నూతన సభ్యత్వ నమోదుపై సభ్యత్వ నమోదు అసెంబ్లీ ప్రముఖ్ పోల్సాని సంపత్ రావుతో కలిసి ముఖ్యకార్య కర్తలతో శుక్రవారం జిల్లా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 1న జాతీయ అధ్యక్షులు జెపినడ్డా చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారం భమవుతుందన్న ఆయన, మొదటి సభ్యత్వాన్ని భారత ప్రధాని నరేంద్రమోదీ కి అందించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 50వేల సభ్యత్వాలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నామన్నారు. సభ్యత్వ నమోదు కోసం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కన్వీనర్ల నియామకం చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, జూలపల్లిమండల ఇంచార్జ్ తంగేడ రాజేశ్వర్ రావు, పెద్దపల్లి టౌన్ ఇంచార్జ్ ఈర్ల శంకర్, గుడ్ల సతీష్, కందుల రాజేందర్, జాపతి రాజేష్, ఉమేశ్, సతీష్, వేణు, ఆవుల శ్రీనివాస్త, తదితరులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్స్ లను డిప్యూటేషన్ పై పంపవద్దు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు రాజమణి, రమాదేవి లను డిప్యుటేషన్పై పంప వద్దని వైద్యాధికారి ప్రదీప్ కుమార్కు శుక్రవారం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉందని, చుట్టు పక్క ల గ్రామాల మహిళలు సైతం ప్రసూతి సేవల కొరకు వస్తారని, కాబట్టి స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్ పై పంపవద్దని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్వల శంకర్, నాయకులు దాసరి శివ, అనవేణి రాయమల్లు, దుర్కి కొమురయ్య, నేదురు సురేష్, రంగం మధు, పోతరవేణి శంకర్, పరికిపండ్ల గణపతి, తదితరులు పాల్గొన్నారు.



# రామగిరి ఖిల్లా లో పర్యటించిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లాలో శుక్రవారం కాళేశ్వరం జోన్ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్(సీ.సీ.ఎఫ్) బి.ప్రభాకర్ పర్యటించారు. బేగంపేట గుట్ట పైకి ఎక్కారు. బేగంపేట-రత్నా పూర్ మధ్యలో ఉన్న ఖిల్లా లోని ఏడు రాతి దర్వాజలను పరిశీలించారు. గుట్టపై ఉన్న రహస్య సొరంగాలను, వ్యూ పాయింట్ ను తిలకించారు. పిల్లల ఫిరంగిని, సీతమ్మ కోలనును పరిశీలి ంచారు. బేగంపేట- రత్నాపూర్ శివారులోని రామగిరి ఖిల్లా పై ఉన్న కట్టడాలను వనరులను ఆయన పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా అటవీశాఖ అధికారి సిహెచ్.శివయ్య తో కలిసి ఈయన ఖిల్లా పై ఉన్న విశేషాలను తెలుసుకున్నారు. రత్నాపూర్ నుండి కిందకు దిగారు. గుట్ట పై వీరి పర్య టన సుమారు 6 గంటలు పట్టింది. వీరి వెంట మంథని రేంజ్ ఆఫీసర్ సిహెచ్ నాగయ్య, సెక్షన్ ఆఫీసర్ ఎండీ.అమిరుద్దీన్, బీట్ ఆఫీసర్లు పసరగొండ.రంజిత, మాధురి, శ్రీకాంత్, వరప్రసాద్, తిరుపతి,ప్రదీప్, గైడ్ కనవేన.ముత్యాలు పాల్గొన్నారు





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 24 ఆగష్టు 2024

7


# విద్యార్థినుల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**-పాఠశాలల్లో విద్యార్థులకు “పోక్సో పై చైతన్యం” పేరుతో పోక్సో యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కార్యక్రమాలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మహిళలు విద్యార్థుల భద్రతకు రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యతనిస్తోందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఫోక్సో చైతన్యం పేరుతో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజం య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించడం వల్ల ఏవైనా అనుకోని సంఘటనలు ఎదురైతే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,పోలీస్ వారికి సమాచారం అందిస్తారని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో “ఫోక్సో పై చైతన్యం” పేరుతో విద్యార్థిని, విద్యార్థులకి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఫోక్సో చట్టం, పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షలపై,సోషల్ మీడియా,సైబర్ క్రైమ్ ల వల్ల కలుగే అనర్ధాలపై విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో



ఉత్తమ లక్ష్యాలను ఎన్నుకుని,సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోలే తప్ప, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. మైనర్ బాలికలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారికి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని,తద్వారా తమ విలువైన జీవితం అంతా జైల్లోనే మగ్గిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిని ఎట్టిపరి స్థితుల్లోనూ విడిచిపెట్టబోమని హెచ్చరించారు. మహిళలను గౌరవించడం, వారికి అండగా నిలబడడం వంటివి అలవర్చుకోవాలని సూచించారు. చిన్నారులు తమకు ఇంట్లో, పాఠశాలలో, వీధుల్లో పొరుగువారితో ఎదురయ్యే రకరకాల వేధింపులు, అసభ్య ప్రవర్తన,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి నిర్భయంగా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని,తల్లిదండ్రులు కూడా తమ పిల్లలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు,విద్యార్థినిలు తమకు ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425కు పిర్యాదు చేయాలని, పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల టౌన్ సి.ఐ కృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజాం,సిడబ్ల్యుసి చైర్పర్సన్ అంజయ్య,షీ టీం ఏ.ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది రమాదేవి, ప్రియాంక,మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, ఐసిపిఎస్ సిబ్బంది,సఖి సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## అడ్వాన్స్ ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**-శిక్షణ సర్టిఫికెట్లను అందజేసిన నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర**

**సూర్య వేములవాడ**



అడ్వాన్సుడ్ ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ నేర్చుకున్న మహిళలు ఈ శిక్షణతో మరింత ఆర్థిక అభివృద్ధి సాధించాలని నాబార్డ్ డీడీఎం దిలీప్ చంద్ర పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ మండలంలోని చింతల్ తాన, అనుపురం గ్రామాలలో అడ్వాన్స్ ఫ్యాషన్ డిజైనింగ్ ఇన్ డిఫరెంట్ మోడల్స్ శిక్షణ పొందిన మహిళలకు నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ దిలీప్ చంద్ర సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాబార్డ్ డీడీఎం మాట్లాడుతూ 20రోజులపాటు నాబార్డ్,జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణను పూర్తి చేసుకున్న స్వశక్తి మహిళలకు స్కూల్ యూనిఫార్మ్ స్టిచ్చింగ్,అధునాతన మోడల్ క్రాస్ నెక్ బోట్ నెక్ కఫ్ అండ్ కాలర్ నెక్ కోల్డ్ షోల్డర్ క్లోవ్ స్లీవ్ బ్లౌజెస్ రుపెల్ వీటికి ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉందన్నారు. ఒక్క బ్లౌజ్ కు 3వేల నుండి 10వేల రూపాయల వరకు చార్జ్ చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ తరువాత ప్రతి ఒక్కరూ కూడా బ్యాంకు ద్వారా క్రెడిట్ లింక్ కేజీ పొందాలని,తద్వారా ప్రతి ఒక్కరూ యూనిస్థాపన నెలకొల్పాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం మహిళలకు ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఆకుల లింగం గౌడ్,జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, జనవికాస ట్రేట్నర్ గందే మనిష,జన వికాస కోఆర్డినేటర్ రాజు పెసరి,వివోఏలు స్వప్న,అధ్యక్షురాలు సుమలత 120మంది స్వశక్తిశక్తి మహిళలు పాల్గొన్నారు.

## మాలల ఐక్య పోరాట సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల మాలల ఐక్య పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని జిల్లా మాలల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ తుంగ శివరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాందాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎడ్ల సుధాకర్, మాదాసు భూమయ్య, కార్యదర్శి గా కులేరు బాబు, ప్రధాన కార్యదర్శి గా నక్క పర్శరాములు, కోశాధికారి గా ఎర్రవెల్లి ప్రసాద్, గౌరవ సలహాదారు గా కులేరు చంద్రయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు జిల్లా మాలల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ తుంగ శివరాజు, కోకన్వీనర్ జక్కుల యాదగిరి, నాలుక సత్యం, బుర యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు అంగూరి సుధాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాందాల శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకముంచి నా ఎన్నికకు సహకరించిన మండలంలోని మాల సోదరులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సి వర్గీకరణ పోరాటంలో తన బాధ్యత గా ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల మాల కులస్తులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ బోల్తా పలువురికి గాయాలు

**సూర్య తంగళ్ళపల్లి**



బద్దెనపల్లి గ్రామ శివారులో హైదరాబాదు నుండి వేముల వాడకు వెళ్తున్న అంబులెన్స్ బోల్తాపడగా, వేములవాడ పట్టణానికి చెందిన ఓ పేషంటును తరలిస్తున్న క్రమంలో అంబులెన్స్ అదుపుతప్పి బోల్తాపడగా పేషెంట్, అతని కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు కాగా 108 లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**సూర్య తంగళ్ళపల్లి**



నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ,వ్యాక్సిన్లు,ఓపి,కాన్పుల రిజిస్టర్, ఫ్రిజ్లో వ్యాక్సిన్లను తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ ఈరోజు ఎంతమంది ఓపి వచ్చారని,పిహెచ్ సిలో ఇప్పటివరకు ప్రసవాలు ఎన్ని చేశారు అని డాక్టర్ను ప్రశ్నించారు,కుక్క కాటు,డెంగ్యూ టెస్ట్ కిట్లపై ఆరా తీశారు. ఈరోజు 15 మంది ఓపి రాగా వారిలో ఇద్దరికీ రక్త పరీక్షలు చేసా మని,ఈ నెలలో 19 కాన్పుల లక్ష్యం కాగా10 చేశామని, అన్ని టెస్ట్ కిట్లు వ్యాక్సిన్లు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి డాక్టర్ జిందం రేఖ తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని,ఇక్కడే అన్ని పరీక్షలు వైద్యం అందించాలని సూచించారు. హాస్పిటల్ ఆవరణలో స్వచ్ఛత,పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా పై ప్రత్యేక దృష్టి పెట్టి టెస్టులు,మెడిసిన్ అందించాలని సూచించారు. హాస్పిటల్ కు కావాల్సిన కిట్లు మందులు ఏమైనా అవసరం ఉంటే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సందర్శించిన బిఆర్ఎస్వి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం తనిఖీ చేసింది. బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ సందర్శనలో బీసీ వెల్ఫేర్ వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో సరియైన మౌలిక వసతులను కల్పించాలని మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజ నాన్ని, అల్పాహారాన్ని అందించాలని కోరారు. వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని సంప్రదించాలని విద్యార్థులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టి శ్రీనివాస్, కోడం వెంకటేష్,నవీన్,తిరుపతి,సాయి,రోహిత్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట లో ఉచిత కంటి వైద్య శిబిరం

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**సూర్య గంభీరావుపేట**



లయన్స్ క్లబ్ ఆఫ్ గంభీరావుపేట ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డాక్టర్ మదేకర్ చారి టబుల్ ఐ హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి వైస్ చైర్మన్ చిదుర సురేష్ల సహకారంతో మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 48 మందికి కంటి పరీక్షలు నిర్వహి ంచారు. 13 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం కరీంనగర్ రేకుర్తి ఐ హాస్పిటల్ కుతరలించారు. ఉచిత రవాణా భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు నీవూరి కమలాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు,గొల్లపల్లినాగరాజు సభ్యులు పాల్గొన్నారు.

## విలాసాగర్ హై స్కూల్లో అంతరిక్ష దినోత్సవ వేడుకలు

**సూర్య బోయినపల్లి**



జాతీయ అంతరిక్ష దినో త్సవ వేడుకలు శుక్ర వారం బోయిన పల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మాదిరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు . ఈ సందర్భంగా విద్యార్థులు ఇస్రో ఆకృతి ప్రదర్శించుకోని,అంతరిక్ష రంగంపై క్విజ్ పోటీలను నిర్వహించుకున్నారు. చంద్రయన్ పై పోస్టర్ రూపొందించారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ చంద్రాయన్ త్రి విజయవంతం గా చంద్రునిపై పూర్తయిన రోజును పురస్కరించుకొని భారత ప్రభుత్వం ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం గా ప్రకటించిందని ఆయన అన్నారు విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. అనంతరం విజేతలకు బహుమతులను ఉపాధ్యాయ బృందం అందజేశారు.

సూర్య
శనివారం 24 ఆగష్టు 2024

# మహిళల సమస్యల పరిష్కారానికే శుక్రవారం సభ

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య చొప్పదండి**



మహిళల సమస్యల పరిష్కారానికి జిల్లాలో శుక్రవారం సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మహిళలంతా ఈ కార్యక్రమాన్ని చక్కగా వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శుక్రవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో జరిగిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో పాటు ఇతరత్రా సమస్యలు ఏవి ఉన్నా ప్రతి శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో జరిగే శుక్రవారం సభకు హాజరై వాటిని చర్చించుకొని పరిష్కరిం చుకోవాలని సూచించారు. సమస్యలను లోలోపల ఉంచుకొని మానసికంగా కృంగిపోవద్దని, వాటికి శుక్రవారం సభలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మహిళలు పోషకాహారం తీసుకోవాలని, రక్తహీనత బారిన పడవద్దని పేర్కొన్నారు. బలవర్ధకమైన ఆహారం తీసుకుంటూనే ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. అనారోగ్యం బారిన పడితే ఆ ఇల్లు, సమాజం అదే రీతిన ఉంటుందని చెప్పారు. ప్రతి శుక్రవారం శుక్రవారం సభకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్యాధికారులు, ఇతర మండల స్థాయి అధికారులు అందరూ హాజరవుతున్నారని తెలిపారు. వీరి దృష్టికి మహిళలు ఏ సమస్య ఉన్నా తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులను వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి



డబ్బులు ఖర్చు చేసుకోవద్దని పేర్కొన్నారు. చిన్నారులకు జిల్లా కలెక్టర్ అక్షరాభ్యాసం, అన్నప్రసన్న చేయించారు. అలాగే గర్భిణీలకు సీమంతం చేశారు. అనంతరం గుమ్లాపూర్ లోని పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు తదితర సమస్యలు పలు అంశాలపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు కనుక్కున్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతోనూ మాట్లాడారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. రోగులు ఎంతమంది వస్తున్నారు.. వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని జిల్లా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే... గుంతలతో ప్రయాణికుల అవస్థలు..

## - లింగన్నపేట రోడ్డు దుస్థితి - పట్టించుకోని అధికారులు

**సూర్య గంభీరావుపేట**

గతుకులు గుంతల రోడ్లపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. చినుకు పడితే చాలు రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ చౌరస్తాలో ముస్తాబాద్ కామారెడ్డి ప్రధాన రహదారిపై అడుగుకో గుంత... గజానికో గొయ్యిలా మారాయి. రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో ఏ పక్కన గొయ్య ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చినుకు పడితే చిత్తడిగా మారి వాహనాలు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. రాత్రివేళ గుంతలు పడిన మార్గాల్లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతు



న్నారు. నెలల తరబడి ప్రయాణికుల అవస్థలు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గాయాల పాలవుతున్నామని స్థానికులు వాహనదారులు ఆరోపిస్తున్నారు.

### - గుంతలతో అవస్థలు



లింగన్నపేట చౌరస్తాలో నెలల తరబడి గుంతలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం కావడంతో గుంతలలో నీరు నిలిచి గుంత ఏర్పడక వాహన దారులు ప్రమాదాలకు గురవు తున్నారు. పలుమార్లు అధికారులకు సమస్యను విన్నవించినా గానీ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రధాన రహదారి కావడంతో గుంతలు ఏర్పడక ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేయాలి.

**- బోదాసు స్వామి, బిజెపి నాయకుడు, లింగన్నపేట**

# ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను పెంచాలి

## - మెడికల్ కాలేజీ సిబ్బందిని డాక్టర్లుగా నియమించవద్దు - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సిజేరియన్ డెలివరీల శాతం దాదాపుగా 90 శాతంగా మన జిల్లాలో ఉందని, దానిని తగ్గించాలని, రాష్ట్రంలో 60 శాతం సిజేరియన్ లు, 40 శాతం నార్మల్ డెలివారీలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు కలిపి టార్గెట్ ఉందని తెలిపారు. ఆసుపత్రుల తనిఖీల కోసం డాక్టర్లచే టీం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మెడికల్ కాలేజీ సిబ్బందిని డాక్టర్లుగా పెట్టకూడదని, డాక్టర్లు సెలవులో ఉన్నప్పుడు జూనియర్ డాక్టర్లు హాస్పిటల్ లో ట్రీట్ మెంట్ చేయరాదని తెలిపారు. హాస్పిటల్ పేరు ఒకరి మీద రిజిస్ట్రేషన్ ఒకరి మీద కాకుండా




డాక్టర్ పేరు మీద హాస్పిటల్ రిజిస్ట్రేషన్ అయి ఉండాలి. పేషెంట్ల దగ్గర ఎక్కువ ఫీజు, అనవసరమైన టెస్టులు చేస్తున్నట్లు ప్రజావాణిలో కంప్లైంట్స్ వచ్చినట్లు తెలిపారు. ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం 259 ప్రకారం హాస్పిటల్స్ ట్రీట్ మెంట్ గురించి బోర్డ్ ఏర్పాటు చేయాలని, ఆరోగ్య సేవల గురించి, టెస్టుల గురించి, ఆక్సిజన్, వెంటీలేటర్స్ డిస్ప్లే చేయాలని సూచించారు. హాస్పిటల్ లో బయో మెడికల్ వేస్టేజ్ ఎలా సెగ్రిగేట్ చేయాలి అని సరైన అవగాహన లేదని మున్సిపల్ కమిషనర్లతో కోఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. అదే విధంగా హాస్పిటల్ లో డాక్టర్స్ సర్టిఫికెట్స్ డాక్టర్ ఓ. పి. రూమ్ లో పెట్టుకోవచ్చుని, ఫైర్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్ మాత్రం రిసెప్షన్ దగ్గర కచ్చితంగా ఉండాలని తెలిపారు. హాస్పిటల్ లో డాక్టర్ల స్థానంలో వేరే వారు ఉండకూడదని, ల్యాబ్ టెక్నీషియన్ కి కూడా నైపుణ్యత ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రి పేరు వేరే వారి మీద రిజిస్ట్రేషన్ అయి ఉంది డాక్టర్స్ కానీ వారు ట్రీట్ మెంట్ చేస్తున్నట్లు తమకు కంప్లైంట్స్ వస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమీయుద్దీన్, జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి, డిప్యూటీ DM&HO శ్రీనివాస్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మిడ్ మానేరు నుండి ఎల్ఎండికి నీటి విడుదల

**సూర్య బోయినపల్లి**



మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి ఉన్నతాధికారుల సూచనల మేరకు నేడు శనివారం ఉదయం 06:00 గంటలకు ఎల్ఎండీకి నీటిసరఫరా చేసేందుకు ఎంఎంఆర్ రేడియల్ గేట్ల నుంచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నాము. దిగువ గ్రామాలకు సంబంధించిన పోలీసు, రెవెన్యూ అధికారులు , ప్రజాప్రతినిధులు, వారు గ్రామస్తులను అప్రమత్తం చేయాలని కోరుతున్నాము. అలాగే నదిలో ఉన్న మోటార్లను వీలైనంత త్వరగా తొలగించాలని కోరుతున్నాము.

# ఖని' ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్, డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయండి

## -వైద్యఆరోగ్య శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్, డయాగ్నోస్టిక్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు హైదరాబాదులో మంత్రిని కలిసిన ఆయన ఇక్కడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు ఇంకా అందాల్సిన సేవలపై సుదీర్ఘంగా చర్చించారు. అబ్లేషన్, యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ, పేస్‌మేకర్లు, ఐసిడి ల ఇంప్లాంటేషన్‌తో సహా పరీక్షలు, విధానాలకు క్యాథ్ ల్యాబ్ ఉపయోగపడుతుందని మంత్రికి వివరించారు. తమ ప్రాంతంలో గుండె జబ్బుల బారిన పడి అనేకమంది మృత్యువాత పడుతున్నారని, క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు ద్వారా కార్డియాలజిస్ట్ నేతృత్వంలోని వివిధ నిపుణుల బృందం వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా రోగులకు సంబంధించిన పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని, రామగుండం నియోజకవర్గ పరిధిలో నిరుపేదలు వేల సంఖ్యలో ఉన్న దృష్ట్యా వారికి మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటుచేసి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది కొరత లేకుండా చూడాలని మంత్రిని రాజ్ ఠాకూర్ కోరారు. వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల వసతులు, సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

## -గంజాయి నిర్మూలనకు ప్రచార రథాన్ని ప్రారంభించినజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**




రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంజాయి,మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా చేసేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు. ఇప్పటికే జిల్లాలో విస్తృతంగా గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు చేస్తూ గంజాయి సేవించే వారిని ,వారికి గంజాయి అందిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామని వెల్లడించారు. గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు,యువకులు,ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ ప్రచార రథం పట్టణ పరిధిలోని ప్రధాన కూడళ్ల,విధుల వెంబడి తిరుగుతూ గంజాయి, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పిస్తుందని ఎస్పీ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి విక్రయించినా,సాగు చేసినా, రవాణా చేసినా ఆ సమాచారం యాంటీ నార్కోటెక్స్ బ్యూరో ఫోన్ నెంబర్ 8712656392కు అందించాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. గంజాయి కి అలవాటు పడిన వారిని పోలీస్ డి ఆడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కోసం కూడా పై నంబర్ ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

- విద్య ప్రమాణాలు పెంపొందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు
- కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులతో సహపంక్తి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్

**సూర్య, కోనరావుపేట**

విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ భీమ్యానాయక్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మద్రిమడ్ల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, మర్తనపేట లోని ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను తనిఖీ చేసి, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినిలతో ఆయన ముచ్చటించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను అదనపు కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి



విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహారాన్ని సకాలంలో అందజేయాలన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోగాలు రాకుండా పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఆదేశించారు.మర్త నపేటలోని అంగన్వాడి కేంద్రం లో పూర్వ ప్రాథమిక విద్య కేంద్రం అమలు తీరును ఆయన పరిశీలించారు. పిల్లల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని, బరువు తక్కువ ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన పౌష్టికాహారాన్ని ఎప్పటి కప్పుడు పిల్లలకు అందజేయాలన్నారు. మరిమడ్ల లో ఏకలవ్య మోడల్ స్కూల్ లో విద్యార్థులకు స్థానికంగా ఉంటూ నాణ్యమైన విద్యను మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుమాధవ్ ఆధ్వర్యంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ Sur స్కూల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను ఆయన సందర్శించారు. వర్షాలకు సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఒకవేళ విద్యార్థులు అస్వస్థతకు గురైతే పిహెచ్ సి తెసుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, తహశీల్దార్ విజయప్రకాశ్ రావు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.



## ఆపన్న హస్తం అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-భార్య మరణంతో సౌదీలో ఉన్న భర్త తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు

-కంపెనీ అధికారులకు లేఖ రాసిన ప్రభుత్వ విప్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



కష్టాల్లో ఉన్న కుటుంబానికి ఆపన్న హస్తం అందించి మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. రాజన్న సిరిసిల్ల జిల్లా ముష్టిపల్లి గ్రామానికి చెందిన చీమల సంతోషి అనే మహిళ గురువారం వ్యవసాయ పనులను ముగించుకొని ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందింది. కాగా మృతురాలు సంతోషి భర్త చీమల మహేష్ నెల రోజుల క్రితమే బ్రతుకుదెరువు కోసం సౌదీ అరేబియాకు వెళ్లి దమంలోని నెస్మా & పార్టనర్ కంపెనీలోపని చేస్తున్నాడు. సంతోషి మృతి చెందడంతో చీమల మహేష్ ను భారతదేశానికి త్వరగా తీసుకురావాల్సిందిగా మహేష్ బంధువులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని సంప్రదించగా,తక్షణమే ఆయన స్పందించారు. చీమల మహేష్ ను త్వరగా స్వదేశానికి పంపించాల్సిందిగా కోరుతూ సౌదీ అరేబియా దమంలోని నెస్మా & పార్టనర్ కంపెనీ వారికి లేఖ రాసి అధికారులతో మాట్లాడారు. ఆది శ్రీనివాస్ విజ్ఞప్తికి స్పందించిన కంపెనీ చీమల మహేష్ భార్య మృతికి సంతాపం తెలియజేస్తూ అతన్ని భారతదేశానికి పంపించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, శుక్రవారం స్వదేశానికి పంపిస్తున్నట్లు పేర్కొన్నారు.కాగా ఆపదలో ఉన్నామని ఆది శ్రీనివాస్ ను సంప్రదించగానే తక్షణమే స్పందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిఎల్వోలు ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటరు జాబితాను సవరించాలి
## తహసిల్దార్ ఆరిఫోద్దిన్

**సూర్య, కమాన్‌పూర్**



కమాన్ పూర్ మండలంలోని ప్రతి బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్ జాబితాను సవరించాలని కమాన్ పూర్ తహసిల్దార్ ఆరిఫోద్దీన్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ కే శ్రీనివాస్ ఒకరోజు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఇంటికి సర్వే నిర్వహించి ప్రతి ఇంటిలో వారి యొక్క ఓటు హక్కులో ఎలాంటి తప్పులు ఉన్న వాటిని ఫారం 8 ద్వారా సరి చేయాలని కోరారు. అలాగే ఓటర్ లిస్టులో ఎవరైనా వ్యక్తి చనిపోయిన యెడల వారిని గుర్తించి ఫారం 7 నమోదు చేయాలి అని తాసిల్దార్ అన్నారు. జనవరి ఒకటి 2025 వరకు 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి నూతన ఫారం నంబర్ సిక్స్ నమోదు చేయాలి అని అన్నారు. అలాగే ప్రతి ఒక్క బిఎల్ఓ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని ఇట్టి సమావేశంలో బూత్ స్థాయి అధికారులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సతీష్ జూనియర్ అసిస్టెంట్ కిరణ్, ఇతరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించాలి

-పెద్దిగారి శ్రీనివాస్

**సూర్య, ముస్తాబాద్**



ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముస్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఖాళీ ఏర్పడటం తో.ఈ చైర్మన్ పదవికి ఎస్సీ మహిళ రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. చైర్మన్ పదవి కోసం మండలములో ఎవరిని నియమించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్చలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న,నేటి వరకు కాంగ్రెస్ లో చురుకుగా పాల్గొనడమే కాకుండా ప్రజా సమస్యల పైన అనేక పోరాటాలు చేసి రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఎన్నో పనులు చేసిన,చదువుకున్న నాకు చైర్మన్ పదవి ఇవ్వాలని సిరిసిల్ల ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## సిపిఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయుల నిరసన

**సూర్య,రాయికల్**



సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. నష్టం కలిగించే సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ పునరుద్ధరించి,ఉపాధ్యాయ, ఉద్యోగులకు మేలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి నర్సయ్య,పిఆర్టియు టిఎస్ జిల్లా కార్యదర్శి అంతడుపుల గంగారాజం,వేముల మధు, కలవకోట కార్తీక్,సిద్ధ గంగారాజం,వెనుగంటి గిరిధర్,కొల్లూరి భీమయ్యలు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా తాళ్ళపల్లి మనోజ్

**సూర్య - సుల్తానాబాద్**



బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన తాళ్ళ పల్లి మనోజ్ గౌడ్‌ను నియమిం చారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా మనోజ్ గౌడ్ నియామక పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ బీసీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. మండల పట్టణ కమిటీలతోపాటు గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి బీసీ సంక్షేమ సంఘం బలోపేతం చేస్తామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులుకృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ తంగెళ్లపల్లి రాజ్ కుమార్‌లకు మనోజ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు..

## కస్తూర్బా విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, తంగళ్ళపల్లి**



పద్మా నగర్ గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ,వంట సామాగ్రి,స్టోర్ రూమ్ కిచెన్ ను పరిశీలించారు.మెనూ ప్రకారం ఈరోజు ఏ ఏ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారో చూశారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించి,విద్యార్థులకు పాఠాలు బోధించారు.మ్యాథ్స్,ఇంగ్లీష్,బయో సైన్స్ సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేశారు.టీచర్లు పాఠాలు బోధిస్తున్నప్పుడే విద్యార్థులు నోట్స్ రాసుకోవాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో పిజిసిఆర్ టి.సంతోషిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆరెస్ నాయకులు రోడ్లమీదకి ఎక్కి ధర్నా చేయడం విడ్డూరం

- బిఆర్ఎస్ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నివాసంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాలలో కనీసం లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని వారన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ను విమర్శించడం సిగ్గుచేటు అని వారన్నారు. రైతుల కోసం ధర్నా చేస్తున్నామని ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప రైతుల కోసం నిజాయితీగా కొట్లాడడం లేదన్నారు. ఆగస్టు 31 వరకు రైతులకు ఏదైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవచ్చని సమయం ఇచ్చినప్పటికీ గడువు దాటకముందే బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్ల మీదకి ఎక్కి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రుణమాఫీ కానీ రైతులు అధైర్యపడవద్దని రైతుల వెంట కాంగ్రెస్ పార్టీ ఉంటుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పార్టీ రైతు సంక్షేమం కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, ముప్పిడి శ్రీధర్, రవీందర్, పాత సత్యలక్ష్మి, అన్నారం శ్రీనివాస్, గూడూరు మధు, అరుణ్ తేజ చారి, సూగురి నాగభూషణం, నాగుల రవీందర్, ఆడగట్ల అనిత, కొక్కుల బాలకృష్ణ, వస్తాదు కృష్ణ, అక్కనపెల్లి నరేష్, అంబాటి చందు, సాబీర్, కోలకాని రాజు, గుర్రం తిరుపతి, పల్లపు రాజేందర్, గోలీ తిరుపతి, పోతుగంటి వెంకన్న, చేకుర్తి రమేష్, కుమ్మరి శేఖర్ తదితరులున్నారు.

## బాలల లైంగిక వేధింపుల నివారణపై ఎస్సై అవగాహన సదస్సు

**సూర్య, ముస్తాబాద్**

మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు మహిళల రక్షణ కోసం ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ఎస్సై గణేష్ ఆధ్వర్యములో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాలికల పై జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అరికట్టడానికి,మహిళల భద్రతా కోసం షి టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఎవరైనా ఏదైనా ఆపదలో ఉంటే 100,1098కి డయల్ చేసి సమస్య నుండి బయటపడాలి అన్నారు.



# దళిత మహిళపై దాడి చేసిన మడ్డి ఎల్లయ్యపై చర్యలు తీసుకోండి

## -సిపిఐ అధినేతలను కోరిన అంబేద్కర్ యువజన సంఘం

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న దళిత మహిళా కార్మికురాలు జనగామ స్వప్నను కులం పేరుతో దూషించి, దాడి చేసిన సిపిఐ పార్టీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకుడు మడ్డి ఎల్లయ్య పై పార్టీ, యూనియన్ పరంగా చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య నాయకులు సిపిఐ పార్టీ నేతలను కోరారు. ఈ మేరకు శుక్రవారం వరంగల్ జిల్లాలో జరుగుతున్న సిపిఐ మహాసభల్లో ఆ పార్టీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, తెలంగాణ కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా ఇంచార్జ్ తరాల సందీప్, ఆ జిల్లా ముఖ్య నాయకులు కలిసి దాడి జరిగిన తీరును వారికి వివరించారు. పుట్టినరోజు వేడుకల్లో ఉన్న స్వప్న, ఆమె స్నేహితులను ఒక పథకం ప్రకారం మడ్డి ఎల్లయ్య తాను నివసించే బస్టాండ్ కాలనీకి ఆమెను పిలిపించి అతనితో పాటు అతని కుటుంబ సభ్యులు, అనుచరులు స్వాతంత్ర దినోత్సవానికి ముందు రోజు అర్ధరాత్రి జనగామ స్వప్నను ఎస్సీ కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా కొట్టి అత్యాయత్నం చేశారని సందీప్ సిపిఐ నేతలకు వివరించారు. దళిత అణగారిన వర్గాలకు, సింగరేణి బొగ్గు గని కార్మికులకు అండగా ఉండాల్సిన సిపిఐ పార్టీ దళిత, కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తుందని తప్పుడు సంకేతాలు ఆ నాయకుడు తప్పిదాల వల్ల వెళ్లే అవకాశం ఉందని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఎల్లయ్యను కాపాడుతున్నాడనే విషయం తమ దృష్టికి వచ్చినట్లు సందీప్ చెప్పారు. ఇదిలా ఉండగా దళిత మహిళా కార్మికురాలు స్వప్న పై జరిగిన దాడిని సిపిఐ హై కమాండ్ సీరియస్ గా తీసుకున్నట్లు సమాచారం.

# పాదయాత్రగా హజ్‌కు బయలు దేరిన ముస్లిం యువకుడు

**సూర్య సుల్తానాబాద్**



ఖమ్మం జిల్లా ఇల్లందు నుండి పాద యాత్రగా హజ్‌కు బయలుదేరిన ముస్లిం యువకుడు అబ్దుల్ అభిద్ కు దుబ్బపల్లి వద్ద మాజీ కో- ఆప్షన్ అబ్దుల్ సలీం, రిటైర్డ్ ఉద్యోగి రషీద్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. అబ్దుల్ అబిద్ తో కలిసి దుబ్బాపల్లి నుండి సుల్తానాబాద్ వరకు నడిచారు. ఈ నెల 10న ఇల్లందు నుండి బయలుదేరిన అభిద్ దాదాపు 9 వేల కి.మీ మార్గంతో పది నెలల వరకు హజ్ చేరుకుంటారని అబ్దుల్ సలీం తెలిపారు. అనంతరం పట్టంలోని అబ్దుల్ సలీం నివాసంలో అబ్దుల్ అభిద్ ను ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు తాహెర్, అబ్దుల్ రాఫీక్, మోబీన్, గోర్ మియా, సాజిద్ లతో పాటు పలువురు ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ బ్యారికెడ్లు అందించిన దంత వైద్యులు

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి దంత వైద్యశాల వైద్యులు నిట్టూరి మహాలక్ష్మి- శ్రీనివాస్ లు శుక్రవారం పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సమక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్ కి పది భారికేడ్లు అందజేశారు. దంత వైద్యులు మహాలక్ష్మి మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం సుల్తానాబాద్ లో మహాలక్ష్మి డెంటల్ హాస్పిటల్ ప్రారంభిచడం జరిగిందని, ఇటీవల సుల్తానాబాద్ లో లారీ సృష్టించిన భీభత్సం చూసి చలించిపోయానని, రోడ్డు ప్రమాదాలను నిలువరించాలనే ఉద్దేశ్యంతో సుల్తానాబాద్ పోలీస్ సంప్రదించి బారికేడ్ల ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐలు శ్రావణ్ కుమార్,ఓంకార్ యాదవ్, అశోక్ రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్,శ్రీ వెంకటేశ్వర ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సా శిబిరం ఏర్పాటు చేశారు.సిరిసిల్ల లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్,కంటి డాక్టర్ లయన్ భానుచందర్ విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ జి.వనజ కుమారి మాట్లాడుతూ చదువుకునే విద్యార్థినులు అనేక మంది కంటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని వారికి మానవతాగా వైద్య సదుపాయం అందించాలనే ఒక సదుద్దేశ్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సిరిసిల్ల వారిని సంప్రదించగా వారు మా కళాశాల బాలికలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినందుకు కళాశాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మురళీ,సీతారాము,నవీన్ రెడ్డి, ప్రవీణ్,శ్రీనివాస్,గంగరాజు, సునీత,అనిత ఆఫీస్ సిబ్బంది స్వప్న,ప్రకాష్,సౌజన్య పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కేదారేశ్వర్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా శుక్రవారం ఆర్.కేదారేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి నూతన ప్రిన్సిపాల్ ను స్వాగతం పలికి పూలే బొకే అందించి శాలువాతో సన్మానం చేశారు. నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

# పాఠశాలకు కంప్యూటర్ వితరణ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు శుక్రవారం కంప్యూటర్ స్కానర్ వితరణ చేశారు. 1996-97లో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలకు 50వేల విలువైన కంప్యూటర్ ప్రింటర్ స్కానర్ యుపిఎస్ అందజేశారు. పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్,ఉపాధ్యాయులు అభినందించారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని సుద్దాల లో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఒద్యరాపు శంకర్,కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్ ,కోశాధికారి దొబ్బల రాజయ్య ,కార్యవర్గ సభ్యులుగా దొబ్బల దేవయ్య , రాజయ్య ,సంజీవ్ , ధర్మదర్ స్వామి ,దాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు శంకర్ ను భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పారిశుద్ధ కార్మికులకు డ్రెస్సుల పంపిణీ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బందికి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఓలాద్రి మల్లారెడ్డి డ్రెస్స్ లు పంపిణీ చేశారు.గ్రామం పరి శుభ్రంగా ఉంచడంలో వారి సేవలు వెలకట్టలేనివని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సేవలకు గుర్తుగా డ్రెస్సులు పంపిణీ చేశానని మల్లారెడ్డి పేర్కొన్నారు.గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో

# రైతు రుణమాఫీ తాసిల్దార్‌కు వినతిపత్రం

**సూర్యా బోయినపల్లి**



బోయినపల్లి మండల బిజెపి అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీ అరుహులైన ప్రతి రైతుకు అందజేయాలని భారతీయ జనతా పార్టీ బోయినపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో రైతు ఋణమాఫీ ఒకటి. రైతులను ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంది. ఏకకాలంలో రెండు లక్షల ఋణమాఫీ హామీ నిలబెట్టుకోవాలని ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతు ప్రామానికి యూనిట్ గా, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఋణమాఫీ వర్తింప చేయాలని బీజేపీ మండల శాఖ పక్షాన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఏదవల్లి పరశురాములు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమ్మిరి శెట్టి గంగయ్య, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షులు సుంకపాక ప్రభు, బిజెపి మండల కార్యదర్శి బొట్టుకు తిరుపతి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కళ్యాణ%శ్% ఆనీల్ కుమార్ బూత్ అధ్యక్షులు బోయిని ప్రసాద్, గైశెట్టి ప్రశాంత్, సూదుల సాయి, రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యతను పెంచుకోవాలి

**- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ జగదీశ్**

**సూర్య, వీణవంక**



21 వ శతాబ్దంలో విద్యార్థులు అందరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ జగదీశ్ అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముకులలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు వివిధ ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న వయసు నుండే ఆర్థిక అంశాలపై అవగాహన కలిగివుండటం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ఈ అంశాలన్నింటిని తల్లిదండ్రులకు, సమాజానికి తెలియచేయవలసిన బాధ్యత విద్యార్థులకు ఉందని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా మేనేజర్ తాన్య రిజర్వ్ బ్యాంకులో విద్యార్థులకు ఉన్న ఉద్యోగ ఉపాధి అవకాశాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్.బి.ఐ ఎఫ్ఎల్సి ఆనంద కుమార్, వీణవంక ఎస్.బి.ఐ మేనేజర్ శ్రీనివాస్, యుబిఐ మేనేజర్ శివ, పాఠశాల ప్రిన్సిపాల్ వేణు గోపాల రెడ్డి, ఉపాధ్యాయులు హఫీజ్, అంజయ్య, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (సిఎఫ్ఎల్) హుజూరాబాద్, జమ్మికుంట సిబ్బంది పాల్గొన్నారు.

# వాలీబాల్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా నాని యాదవ్

**సూర్య, వీణవంక**



కరీంనగర్ జిల్లా సీనియర్ వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికలలో వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు కర్రె నాని యాదవ్ ను జిల్లా జాయింట్ సెక్రెటరీ గా ఎన్నుకోవడం జరిగింది. వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు కన్నా రమేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పి. రామకృష్ణ, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు , కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పదాల అజయ్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన సీనియర్ వాలీబాల్ క్రీడాకారులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

# ఆయుర్వేద వృద్ధాప్య వైద్య శిబిర కార్యక్రమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆయుష్, తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంప్ నందు 50 ఏళ్ల పైబడిన వయోవృద్ధులకు రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, నడుమునొప్పి, అర్శ మొలలు, ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, జిల్లా ప్రోగ్రాం అధికారి ప్రవీణ్ కుమార్, ఎస్ఎన్ఓ స్వామి, రాజేష్, గ్రామ కార్యదర్శి సుష్మా, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశ వర్కర్స్ పద్మ, దేవి, గ్రామ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటా

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజూరాబాద్**



కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటూ చేయూత అందిస్తానని, ఆపద ఉన్నవారు సమాచారం అందిస్తే తప్పకుండా స్పందిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులను శుక్రవారం రోజున అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధులు కొంత వరకు కుటుంబాలకు భరోసాగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు జరుగుతున్నాయని, రోగులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు